# ఆ రొండు నావి

ఆకురాలినసెట్టోలె, దురమాగినపండోలె, పండువారినఆకోలె, పీసువారిన బీర కాయోలె, వొట్టిపోయినచెర్వోలె, దోసినయిల్లోలె, రెక్కలూడిన పక్షోలెవున్న ఎలమంద, పసి నిమ్మపండోలె, పచ్చనిసిగురోలె, దోరకాయోలె, దానిమ్మపువ్వోలె, రెక్కలొచ్చిన చిల్కోలె, పులిబెదురు తాకని జింకపిల్లోలె, కొబ్బరిగిన్నోలె వున్న మన్మ రాలిని ఎంటవెట్టుకోని కోటగడి అసోంటి సాటిలేని కోటిలింగం బంగులకు వొచ్చిండు..

కోటిలింగం అంటె వుత్తుత్తోడుగాదు; తేరిపారజూస్తెసాలు ,పారే పాము నిల వడ్తది. ఏడ్సెపిల్ల ఏడ్పు మాంతది. కర్కోటక మారాజు. ఆయిన సూపు గద్దసూపు. బుద్ధి తేజాబు, మనిషి ఆకారంల బక్కపల్సనైనగని బంట్లు మట్టుకు పగట్యాళ్లనె పగోణి పచ్చి నైత్తురు కండ్ల జూస్తరు. అయినగని కోటిలింగం మాటంటెనె గురి అందరికి. ఆయిన లెక్కచిత్రగుప్తునిలెక్క, తీర్పుతిరుగులేని తీర్పు.

ఏమాట కామాటేగని, ఆడోళ్లవిషయంల మట్కు శివాజీ మారాజే! అసోంటి కోటిలింగం కాడికి వొచ్చిన ఎలమంద తన మంచి సెడ్డల కవిలె కట్ట అంతయిప్పి ఎంట దెచ్చిన పిల్లదాన్ని జూపి 'యింగ నేను శాన్నాళ్లు బత్కను, ఆయింత నేను రాలిపోతె యిపిల్ల దిక్కులేంది గాకుండ అతీగతిజూసె టోళ్లెవ్వరు లేరు అందికె ఆబారం మీ మీదవెడ్డ మంటొచ్చిన, మీరేమంటరో? జిమ్మెదారిమీది ' అంట అప్పగింతలు వెట్టినట్లుసెప్పిండు.

ఆపిల్ల అమాయికత్వాన్ని జూసి, నిజంగనె కోటిలింగానికి కడ్పుల ఆరివారం, వూటసెల్మోలె వూరింది. ఎదనిండినప్రాణవార్తికం మాటలల్ల తొలుకంగ 'సూడు ఎల మంద! నీకూ, నీ మన్మరాలికొచ్చిన భయం బుగులు ఈకాణ్నుండి యావిలేవు. నీవు బేఫి కరుండు ఆపిల్లదాని ఆరొండూనావి ' అన్నడు.

'పొద్దెక్కవట్టె, యింగవూరి మీదవడ్డమంట, యింట్లకెళ్లికచ్చేర్లకొస్తున్న బుచ్చి బాబు సెవులల్ల 'ఆపిల్ల దాని ఆరొండూనావి ' అన్నమాటలొచ్చి ఎల్టేరు తరంగాలోలె వడ్డవి. అప్పుడె మెర్పెంటవురుమన్నరు గని వురుమెంట మెర్పోలె ఆకు మర్సుపిందోలె

వున్న ఎలమంద, ఎన్నెలాలు కండ్లవడ్డది. అప్పుడె నిక్కపొడ్సుకున్న సెవులెంట, రొండుకండ్లు గుడ, ఎవరెట్టు గట్టినట్లు కదలకుండ గాలానికి దగిల్న శాపలోలె జిక్కినయ్.

అప్పుడెవరన్న బారతంకత జదివినోళ్లుగినజూస్తె అచ్చం అదృష్టంజాలక సేవకా వృత్తికివొచ్చిన ద్రౌపదమ్మను జూస్కుంట బీరువోయిన కీచక మారాజోలె వున్నడంట అనెటోళ్లె!

బుచ్చిబాబు కండ్లెంబడె ఆ పిల్లెంటదగిల్న మనుస్సును, మళ్లతనదగ్గెరికి గుంజు కొస్తుండంగనె, యిందాక వొచ్చినతాత యిపిల్లసేయి ఆసరతోటి కట్టెను బూమికి తాటిచ్చుకుంట ఆవలికిసడ్సిండు.

ఇంగ బుచ్చిబాబు జాడిచ్చి సిగిలేటు దమ్ముమీల్సిండు . ఆసిగిలేటు నోట్లకెల్లిదీసి పక్కకు పారేసిండు. ఇంతకు యీబుచ్చిబాబు ఎవరో? కోన్‌కిస్కాగాడు గాదు. సొతాగ కోటి లింగానికి మ్యానత్తకొడుకు. కుడీభుజం అంట జెప్పొచ్చు గని, అంతకన్నకోటిలింగానికి కొండనాల్కె అసొంటోడు అంటనె సొగుసు. అసొంటి బాబుసాబుకు యిప్పటికిప్పుడె ఎక్కళ్లేని వినియం, మర్యాదలు ముంచుకొచ్చినవి. అప్పులువసూలు జేసెరొయ్యలోనికీ, అమీన్‌సాబుకూ ఎప్పుడూ వోసెయ్యి మీసం మీదకి వోయినట్లు బుచ్చిబాబు ఎల్లకాలం తనకొసదేలిన కోరమీసం మెలేసె చేతిని కిందికిదించి పండ్లన్ని యిగిలిచ్చుకుంట కోటిలింగాన్ని జూసి..

'మాంవా ! యిందాక సింగిణోలెవొంగినవోముసలిదొప్ప, గండరిచ్చిన బొమ్మోలె వున్నవోపిల్లనుదోల్కొచ్చిండు సూడు ! వాళ్ల సంగతేందొ? అర్సక రమ్మంటవా? అంట అడ్గిండు.

ఆమా టిన్నకోటిలింగం గుర్రుమంట జూసిండు.

ఆసూపుబుచ్చిబాబు నోట్లుకెల్లి గొంతుజొచ్చి ఆడ్కెల్లి గుండెలు వొడ్సి అటెంక బొడ్డుదాంక జొర్రుతుంటె తట్టుకోలేక బుచ్చిబాబు కెవ్వుమన్నడు. జంగవిల్లి కోటిలింగం గుండెగువ్వ కుయి ంన మూల్గింది.

ఏం, దోసక, మళ్లో మాట మాట్లాడకుండ 'లోపల అత్తమ్మ విలుస్తుండది' అంట మెల్లెగ ఆడికెల్లి జారుకున్నడు బాబుసాబు.

అత్తమ్మ అంటె కోటిలింగం పెండ్లం కాంతమ్మ. ఈమెవో చిత్రమైన మనిషి. మనిషి మంచిదె గని బుద్ధితక్కువది. చెడిబత్కిన సంసారమోలె ఎచ్చిడితనం ఎక్కువ, ఆమె బుద్ధి సంసారం మీద వుండదు, దినానికో కొత్తసీరగట్టుకోను, తీరొక్క రుచులు వండి చ్చుకోని తినసె సరిపోతది. ఎప్పుడు బంగులదిగి కిందికి రాదు, కొప్పు ముడువ, తిలుకం దీర్వ 'వొనమాలి' వొంతు. వొంట వార్పులకు మందివుండనెవుండిరి. ఈకాంతమ్మకు పచ్చీసు ఆటన్న, అట్టచెమ్మన్న శనా యిష్టంగని యీామెకు జంటగ కూసుండి ఆడెటం దుకు పనిలేనోళ్లెవరు? అందికె అప్పుడప్పుడు కోటిలింగాన్నిదొర్కవట్టి ''రొండాట లాడరాదుండి'' అంట గార్వంజేస్తది. అదిగూడ పాలకాయలు బుక్కుకుంటనె.

ఎట్లన్నతప్పదని ముండ్లమీదగూసున్నట్ల వో ఆటాడి, ఏందో ? అవుతల పనివున్నట్ల తప్పిచ్చుకుంటడు, అప్పుడు కోటిలింగానికి మ్యానల్లుడు యాదికొచ్చి 'బాబు మీ అత్తమ్మ ఎందుకొ యాది జేస్తుండదిసూడు ' అనంగనె బాబు యినిపిచ్చుకోనట్లె ఎన్కదరువాజపొంటి అవుతలకి జేరుకుంటడు , కండ్లవడ్తె పగ్గానబిగిచ్చి ఆడమంటదని.

పాపం ! కాంతమ్మకు కోపం ముంచుకొస్తది. తనకు పెండ్లినాడు తల్లిగారిచ్చిన ఎండి పచ్చీసు కాయలను సాకిన కుక్కకూనను ముద్దుజేసినట్ల నిమురుకుంట జూసి పూసల సంచిలదాస్తది. అదిజూసి వొనమాలి దబ్బునొచ్చి 'ఏందయ్య ! కాంతవ్వ దొర్సాని! మొకంసిన్నజేస్కొకుండి, నా కాయింత పందెం ఏయరాదా? ఆడ్త పటుంది ' అంటవొస్తది.

ఆమాటిని ఆటమీదసోకు ఆగవట్టుకోలేక ఆట్లె ఆడ్డువుగానిరా కూసో ! అంట విలుస్త, ననుకుంటది, గని మళ్ల అప్పుడె మనుస్సు గట్టిజేస్కోని -

''యిసే ! పోయి, పోయి, వొనమాలిని సరిబరి గూసుండ వెట్టుకోని ఎట్లాడ్త, ఖదరు తక్వగాదా ! అంట తెలివిపొంగుకొచ్చి 'వొనమాలీ ! పురాగ చిన్నా పెద్ద లేకుండవో తుండవ్, రాంగ రాంగ రాజ గుర్రం గాడ్దె ఐందంట ' కసిరి అప్పుడే మళ్ల ఎందో తినబుద్ధి గాంగ, వొనమాలినిజూసి వొనమాలీ కారపప్పాలు, ఎన్నపూస ఎండికిస్తీల వెట్టుకరా ! బిడ్డ అంటది. ఇదే ఆ తల్లి కాపిరెం తీరు.

బుచ్చిబాబుకు కండ్లు మూసిన తెర్సినగని ఎలమంద మన్మరాలెగానొస్తుండది. అదిగాకుండ ఈ నక్క బావ మాకోటిలింగం మామ 'ఆపిల్లదాని ఆరొండూనావి '

అన్నడప్ ఏందో? ఆమాటకర్థం ? అంట, ఆపిల్లకున్న రొండును గుర్తు వట్టాలె అంట ఎందుకన్న మంచిదని నెత్తికెల్లి మొదలు వెద్దనంట జూసి. మొకాన రొండు కండ్లు, కండ్లే ంజేసుకుంటడు ? కడ్క తాగ, ఆటెంక రొండు సెవులు ! సెవులేంజేసుకుంటడు కొరు క్క తింటడ? ముక్కు వొకటేనాయె; నోరు ! వొకటేనాయె, రొండుకాళ్లు; కాళ్లగాదులే; జాడిచ్చి తన్నినా దిక్కు లేదు; సేతులు, వూహూఁ, యింగ, యింగ, అమ్మో! అమ్మో! ముసలినక్క ఏమొ అనుకున్న పెద్దపిలానె ఏస్తుండడు, ఎట్లన్న అత్తదగ్గెరికి వోయి చెవ్ గొర్కి బద్దురంగ వుండు మంట జెప్త' అనుకున్నడు.

ఇట్ల బచ్చిబాబు రాత్రింబగళ్లు ఆపిల్ల జాడ, దీసుట్లనె మునిగితేల్తుండడు. తెల్లారంగనె యిస్కూటరెక్కి పోతసోత తన తొత్తులను హూషార్‌జేసిండు. అందరు నాల్గుదిక్కుల నాల్గామెడ బూమి కలెదున్నినట్ల ఎతికిన్రు. బస్తీలు, వాడలు, మిద్దెలు, యిండ్లు, పెంకుటిండ్లు, పూరిగుడిసెలు అన్నిగాలిచ్చిన్రు. అయిన గని, పిల్ల జాడగన్రా లేదు.

'అయితె పిల్లెక్కడవాయె ? బూమె మింగెనో ? దిక్కులకు దక్కెన, మొగులెక్క పాయన ? ఇదేం చిత్రం అంట చింతల జిక్కిండు. బయిలెల్లిన గురేటు కాడు చిన్నదో ? పెద్దదా? జీవిని ఏయకుండ వుత్తసేతులరానట్ల యీ బుచ్చిబాబు కదిలిండంటే దండుగ లేసి దక్కిచ్చుకోకుండ, దోపిడిసొమ్ము ముల్లెగట్టుకోకుండ వుత్తసేతుల ఎన్నడు రాలేదు, అందుట్ల వోపావులో, పర్కో కోటిలింగం వొంతుగుడవుంటది. గనియీయాయాళ్ల, పచ్చనోటు, ఎర్రనోటు, బర్రె, గొర్రె, కోడిపిల్ల ఆన కుండ యింటికి నడ్సిండు.

అప్పుడె, గొల్లపల్లె కాణ్నుంచి బీరన్న, మల్లయ్య, అనుమాండ్లు యింగో యిద్దర్ని గూడి ఏడ్పువెొకం బెట్టుకోని కోటిలింగం కాడ్కివొచ్చి 'అయ్యా ! ఎలమంద కాలంజేసిండు, యీ మాట తమరిసెవుల ఏతమంటవొచ్చినం' అన్నరు.

ఆమాటంయిన్న కోటిలింగం 'మీరునడువుండి, నేనొస్త' అన్నడు. మాటదప్పకుండవోయి ముసలాయినను కాష్టం జేసిందాంకవుండి మన్మరాలు 'ఐలమ్మ'ను ఎంటవెట్టుకోని పులిగవిండ్లకు జింకపిల్లను దోలినట్ల బంగులకు తోలుకొచ్చిండు. అయిలమ్మను ఎంటవెట్టుకొస్తున్న వర్తమానం అప్పుడెకాంతమ్మ సెవుల వూదిన్రు పనికత్తెలు. ఆమాటిని కాంతమ్మ బోలుపప్పు నములుకుంట' అయ్యో ! యీ గడీల పనోండ్లు తక్కువైన్రని ఆడిపాప గావల్శివచ్చిందేమొ ? అంట మూతి దిప్పింది.

ఇంతట్లకె ఐలిని ఎంబడి దెచ్చి 'ఇదో ? సూడు ! నీకు ఎల్లకాలం ఎంటవుండెటందుకు యీపిల్లను దెచ్చిన, దీనికి పచ్చీసుగిన ఆడొచ్చంట, పొద్దస్తానం నియిష్టం వొచ్చినంత సేపు ఆడుకో? అంట జెప్పుడే గాక, బద్రం నీ బిడ్డ తీరు జూస్కొ '' అన్నడు.

''బిడ్డ అన్నమాటిని కాంతమ్మ మనుసు మకిలగడిగినట్లై పిల్లను జూసి పిల్లకేంది ? ముత్తెమోలె ముద్దుగుండది ' కడుపుల వెట్టుకోనిసాదుకుంట, లక్షిం కళ కొట్టొచ్చినట్ల కండ్లవడ్తుంది , అని పిల్లా ! నీపేరెందో ? బువ్వదిన్నవా? లేదా ? తిను, మీతాత వోయిండని కుములకు ' అంట బుజ్జగిచ్చినట్ల మాట్లాడింది.

ఐలమ్మవొచ్చిన రొండు దినాలల్లనె యిల్లంత పురాగ తన ఏలుబడికిందికి దెచ్చింది చమత్కారంగ, యిన్నాండ్ల కాంతమ్మకు నాజూకులు, నమోనాలు, వొడ్పులు కొప్పుతీర్పులు, మొకానికి ఎన్నపోడర్లు పాడిపోడర్లు ఏసిరంగులద్దుడు రాకుండె, గని అసొంటి సోకులంటె ప్రాణంయిస్తది. మనిషి బూమ్మీద పుట్టిందె సుకాలను దక్కిచ్చుకొనెటందుకు, అదిగుడ తిండి, సుకం, బట్టసుకం, పైసుకం, అంతె !

కాంతమ్మ సంగతి దెల్సుకున్న ఐలమ్మ, కాంతమ్మ అబ్బురపోయెటట్ల తీరు తీరు తరీకల కొప్పులు దీరుస్తది, తిలకాలు దిద్దుతది, పోడర్లు ఏస్తది, పెదవులకు రంగేసి అద్దంజూపుతది. తీరొక్క చీరల సింగారాలు నేర్పుతది. పచ్చీసు, బారకట్ట, అట్టుచెమ్మ, ఆటలెగాకుండ యిస్పేటాకులు గుడ ఆడ నేర్పింది, ఇదంత జూసి కాంతమ్మకు యీపిల్ల దేవుతలపుట్టుక గని పుత్తుత్త పుట్టుక గాదనిపిచ్చింది. ఎదకు అద్దుకోని ఐలిని సాదుతున్న కాంతమ్మను జూసి కోటిలింగానికి తన ఎదమీద వెట్టిన నల్ల రౌతు బరువు దిగినట్లైంది. వొనమాలకు వోర్వలేనితనం ఎక్కువైంది.

వోనాడు యింటెన్క గున్న మామిడి సెట్టు కింద పచ్చీసు వర్సి ఐలమ్మ, కాంతమ్మదొర్సాని పచ్చీసు ఆడుతుంటె వొనమాలి పక్కల సూస్కుంటనిలవడ్డది. తల్సుకున్నట్ల దస్‌లు, పచ్చీసులు, త్రీసులు పంద్యాలు గుమ్మరించుకుంట ఐలమ్మ కాంతమ్మ కాయలను జంపుతుంటె, కాంతమ్మ యీపిల్లసేతుల ఏందోమైదుగిన వుండదేమొ? అంట చిత్రపోతుండది. ఇంతట్లకె పిల్లికి శాపల వాసన దగిలినట్ల బుచ్చిబాబు ఐలమ్మ వాసన వట్టి పచ్చీసు వర్సిన కాడ్కివొచ్చి ఏందో పనివున్నట్ల నిలవడ్డడు. అప్పుడె కాంతమ్మకు ఆవలికి పోవల్సిన అక్కరొచ్చి బుచ్చిబాబును జూసి-

'బుచ్చయ్యదొర! వోగడిసేపు నాయాట నీవు ఆడు; పిల్లదాంది గట్టిపంటరుసేయి నాయిన, బద్దురం' అన్నది.

ఆమాటయిన్న బుచ్చిబాబుకు అందరాని అమృతం అందినట్ల, దూపగొన్నోణికి మంచినీళ్లసెల్మెదొర్కినట్ల గాంగ 'అత్తయ్య'! మీ 'హుకుం'ను నేనెప్పుడన్నగాదన్నన, అట్లె ఆడ్తగని అంట ఏందో కొత్తపొలిమెర గట్టినట్ల పొంగి పోతుండడు. బుచ్చిబాబు ధాటిచ్చి పంద్యాలేయవట్టిండు, యింగ ఐలమ్మ కావల్శి కంట పంద్యాలను ఎన్కపట్లు వట్టేయ్యంగ కాయలు పుట్కునసస్తుండవి. హుషారు పుంజుకోంగ తనకాయలన్ని పండ్లుజేసి మీసంమీద సెయ్యేసి మెల్కవెట్టిండు, బుచ్చిబాబు.

ఇంతట్లకె కాంతమ్మ వొచ్చి 'బాబుదొర! ఆట ఎంతకాడ్కి వొచ్చె అంటుండంగనె ఐలమ్మ అందుకోని 'దొర్సాని నేను వోడిపోయిన, ఎంతన్నగని దొరల ముంగల నేను నిలవడ్తన, అంట మాటను ముందుకు సాగనియ్యకుండ తెంపేసుకుంట 'దొర్సాని !పేణీలపిండి నాని తయారుండది, వొనమాల పీట, కోల, ముక్కుడు, గిన, అప్పుడె అమరిచ్చిపెట్టింది, యింగనేను ఎన్నరుద్ది పేణీలు వొత్తి కాలుస్త, మీరు పంచదార సల్లుదురు గనిరాండి! అంటపిల్సింది, ఆమాటయినంగనె పేణీలు అప్పుడెనేతిలగోలి, వుబ్బి కరకర లాడంగ తన నోట్లకర్గుతున్నట్లె వూరిళ్లవూరంగ పక్కలున్న తస్తర్లకెళ్లి పిడికెడు కారుపు బూంది దీస్కనోట్ల వోస్కోని ఆట గీట పక్కకువెట్టి 'వొనమాలి! యీజంబుఖాన మడ్సుకోని, గడె మంచం మీదేసి, నీవుగూడ మా ఎంటనె వండెయింట్లకు నడువ్' అన్నది.

ఇదంత జూస్కుంట డింగై, మంతరిచ్చినట్ల నిలవడ్డడు బుచ్చిబాబు. వొనమాల మూడొంకలుదిర్గి, జంఖాన దుల్పి భుజానేస్కోని, బుచ్చిబాబును జూస్కుంట రొండుసేతులు అల్లిబిల్లి జేసిపై అంత యిర్సి, పోయింది.

ఐలమ్మను దేవిడీల జూసినకాణ్నుండి బుచ్చిబాబుకు నిద్రకరువై, వూష్ణంజేసి నెత్తిన చుక్, చుక్రైలు బండ్లేగాదు హవాయి జాజులు నడ్వవట్టినవి. ఇంతకు మా మామ ఈ పోరిని యీ బంగ్లాకు ఎందుకు దెచ్చినట్ల ? ఏందో ? కత వొంటింట్ల కోడిపిల్ల యాడ్కివోతది? గని నాకె బుద్ధి ఆగుతలేదు,' అనుకుంట, దినాం ముప్పొద్దులు కావలిగాణి తీర్గ కావలి గాస్కుంట తిర్గుతుండడు. వుత్తతిర్గుడెగాదు, ఆపిల్ల జూడాల్నని తీరు తీరు దిరస్గుట్టిచ్చుకోని బాలు అదొతీరు గత్తరిచ్చి, త్యాపకు వోసారి మీదకి ఎగేసుకుంట కాలేజిపొట్టెగాణి తీర్గ కండ్లవడ్తననుకుంటుండడు.

ఈయవ్వారం యిట్ల నడుస్తుండంగనె విలాయతుకెళ్లి విజయకుమార్ వస్తున్నట్ల వర్తమానం అందింది. ఇంట్ల అందరు వొడివెట్టి పనులు జేస్తుండరు.

పాపం కాంతమ్మ గూడ ఐలమ్మను పిల్సి 'యీయాల్ల ఆటగినవొద్దుగని సిన్నదొర అంటె నాకొడ్కువిలాయత్‌కెళ్లి ఎల్లుండి పొద్దున వొస్తుండడంట, మల్లనీవు వాణి అర్రగిన శుభ్రంగ అమరిచ్చిపెట్టు అన్నది. ఐలమ్మ గంగెద్దోలె నెత్తూపి బిర బిరవోయింది.

చిన్నబాబు వచ్చెవార్తయిన్న కాణ్నుండి ఐలమ్మకు లోకమంత పూలతోటోలెకండ్ల వడ్తుండది. సూర్యుణ్ణిజూసిన గని, సుక్కల్ను జూసినగని 'ఎన్నెల్నె ' అనుకుంటుండది. మాటమాటకు చెంపలు మోదుగుపూలు వూస్తండవి. కండ్లు గండుచాపల తీర్గ గాన్రాంగ రెప్పలు బరువుగ వాలుస్తుండది; అయినగని వోగడిసేపురికాంలేకుండ పనిల మునిగితేలు తుండది.

ఇంగ కోటిలింగం హుకుంపోంటి అప్పులకిందికి జప్తుజేసిన గుడ్సెలు , బర్రెగొడ్లు, బందెకాండ్లకుదోలినగొర్రెపోతులన్నిటిసియిడ్సిన్రు. తోల్కచ్చివొంగవెట్టి యీపులవెట్టిన బండలు తొలిగిచ్చిన్రు. దండుగలు గిన యావిలేవు. కొడ్కురాంగ కోటిలింగం నిజంగ దయగల్లోడైండు.

అనుకుంటున్న ఎల్లుండిరానె వొచ్చింది. తెల్లారింది, తెల్లారంగనె కోటిలింగం యిల్లంత తనమాటపోంటి, సూటిపోంటి నడ్సినట్టు హుకుంలు ఇస్తుండడు. ఏందొ తొందర, సంబురం! మూడుమోటర్లు యిస్టేషన్‌కాడ్కివొయ్యేటందుకు వొచ్చినిలవడ్డవి. కోటిలింగం, రంతు పెద్దగజేసి బుచ్చిబాబు ! దా! పోదాం! పొద్దువోత లేదా? యాడుండవయా ? ఏంజేస్తుండవ్ ? అంట కూతలేస్తుండడు.

తన ఆజ్ఞల వుండేకోటిలింగం యీయాల్ల తనను ఆర్డరిస్తుండడంటె కోపం గొంతు మట్టం వొచ్చింది గని యిది సమయం గాదు కోపానికి; వొచ్చెటోడు తనకుకావల్సినోడు, వ్యాపారకొడుకాయె, మరిదేంట్ల వో చింతాకంత పొరపొచ్చెం వొచ్చినగని వోర్వలేనితనం అంటరు, నల్గురు మెచ్చరు, గని తానేమొ ఐదికి జాపుతనని పట్నంబోయి, కొత్తబూట్లు, గొనుక్కోని పాయింటు గొడ్గి తోలు ప[illegible]మ్రకు వెట్టి లోపటి షరట్ ఏసి, దొరోలె వొస్తె ఐలి యాండదా ? దానికి జూ[illegible]మ్నుంల పుల్లోలె యీ ముసలోడు నా ఎంట వడ్డడు అంట సీదరిచ్చుకుంట[illegible]ంబెట్టి 'ఆఁ వొస్తుండ మామ అంట వోయిండు.

వాళ్లు అట్లపోంగనె కాంతమ్మ ఐలిని పిల్సి 'తల్లి' ఐలు యిగో! నేను మతి మర్పుల దాన్ని పిలగాడు రాంగనె దిష్టి దగుల కుండ చందిరం నీళ్లు దిష్టిదీయాలె అటెంక మంగళారతియియ్యాలె; అంట జెప్పి మళ్ల ఏందొ యాదికొచ్చినట్ల 'మర్సిన, నీవు నీ గొల్లేశం యిడ్సి జర షైడిమెలుగా(న్రా కుండ కిందికి సీర మావోల్నె గట్టుకో ' ముద్దుగ దువ్వుకోనిజెడేస్కో. ''నాది జరిమల్ల సిగురు పచ్చసీర దండెం మీదేసిన కట్టుకో '' అన్నది.

'ఐలి' జెడేస్కోని కాట్కెలు దీర్సి ఎర్రతిల్కం బెట్టుకోని పొంగిన ఎదలు రయికెసాటున బిగువు సూపంగ పక్కన వొనమాల, ఎంకటి, సరోజ అంత నిలువంగ కాంతమ్మ పక్క పొంటినిలవడ్డది.

ఇంతట్లకె మోటర్లు రానేవొచ్చె ముందు మోటర్ల పెద్ద గుమాస్త, సేరు దారు, బుచ్చిబాబుదిగిన్రు. రొండో మోటర్ల విజయ వాళ్లనాయిన కోటిలింగం వుండరు. ఎన్క మోటర్లకోటిలింగానికి గావల్సిన యిద్దరు ముగ్గురు వూరి పెద్దమణుసులు గూసున్నరు.

తొల్తదిగిన బుచ్చిబాబొచ్చి పక్కపొంటి నిలవడ్డడు. విజయకుమారు రాంగనె ఐలమ్మ కండ్లతోటె నిలువరిచ్చింది, కాంతమ్మ 'ఐలే! దబ్బున చెందిరం నీళ్లు తిప్పిసల్లి, హారతి ఎత్తుండమ్మ అనంగనె వోనమాలి దిష్టిదీసింది, ఐల వొక్కసారి యిచ్చుకున్న తామర మొగ్గలోలె కండ్లన్ని దెర్శి విజయను నెత్తినుండి గోటిదాంక జూసి, దించుకోని, హారతి దిప్పి, తబుకు ఎంకటికి అందిచ్చింది; విజయ దబ్బునపోయి తల్లి కాళ్లకు దండం బెట్టి, సంటిపిలగాణోలె ఎదలకు ఆనిండు; తల్లికడుపునిండింది. అందరు బవంతిలకు నిడ్సిన్రు.

ఇట్ల ఎవ్వరి సంతోషంల వాళ్లుంటె బుచ్చిబాబుకు మట్కు కండ్లు బయిర్లు గమ్మి, కిందవడ్డంత పని ఐంది , ఐలిని జూసి నిజంగ గొల్ల ఎలమంద మన్మరాలా ? కాకుంటె ఏందన్న కామిని బూతంగిన ఈ పిల్ల రూపుకంలవొచ్చి నన్ను నాట్క మాడిస్తుండద ? ఈ పిల్లేంది ? ఈ సోకేంది ? అచ్చం కాలేజిపిల్ల అదిగుడశెట్కారి రకం గాకుండ మంచి, వూంచేభాందాన్ పిల్లతీర్గ వుండది; యిందుట్ల యాదొ ? మతులబు లోతుగనె వుండది.

ఇప్పుడే యిది, నన్నుగానదు; యింగ పైలాపచ్చీసు కోడెగాడు విజయబాబును జూసినంక ... అమ్మో ! ఆ మాటంటనే గుండె గుట్కుమంటది. అట్లగిన ఐతే దాని నజర్ల నేను ఆంతన ? కాదు; ఆం మావిజయ దీన్ని జూడవోయి నాడు . కాలేజిల

దేవగన్నెలసొంటోళ్లు, ముద్దె మాసిపొయ్యేటంతటి సుతార పోండ్లు, సీని బొమ్మలు, వొన్నెల యిస్నకారలు, ముద్దబంతులు, ముచ్చెట్ల చిల్కాలు వుండంగ ఎడ్డీర్కాపుగొల్ల సంతనను జూడొచ్చినాడు ? ఏందో ? నా మోజు, నాకండ్లు గప్పింది అంట సముదాయిచ్చుకున్నడు మనుసును.

ఆయీ మాటలు మాట్లాడుకున్నంక అందరు బోజినాల కాడ్కినడ్సిన్రు. ఆడ టేబిలి మీద ముద్దుగ బట్టవర్సి పిలేట్లు ఎండివెగని, గిలాసులు, చెమ్బులు, కబ్‌గీర్లు, సిన్న గిన్నెలు అమరిచ్చివుండవి. వోమ్యాదర బుట్టికి ముద్దుగ కాయిదంజుట్టి చెత్తకోసం అంట పక్కకు నెట్టివుండది. సన్నమూతి చెంబుల నీళ్ల వోసి పూలు, ఆకులు గోసుకొచ్చి పెట్టి కండ్ల వడ్డది. వోపెద్ద పంచెదెచ్చి సించి చౌకంగ దస్తీలోలెజేసి కుర్సీల మీద ఏసినట్లుండది. వొడ్డన గిన్నెల మీదంగ యీగె దోమ వాలకుండ అన్ని కప్పి కండ్లవడ్డది . అందరు గల గల మంటవొచ్చి కూసున్నన్రు.

ఈ తీర్మాణం, యీసొగుసు అంత జూసి కోటిలింగం కుశి వడుకుంట కాంతమ్మను జూస్కుంట, కొడుకుతోటి 'అరె బాబు ! మీ యమ్మ ఏమో అనుకున్నగని తల్సుకుంటె యింటిని పెండ్లి పిల్లోలె తీరుస్తదిర ! ఈయాళ్లటివొడ్డన తరీకనెజూడరాదు? యిస్తారు హోటల్ జేసిందిర' అంటె విజయకు అది ఎవ్వరి చేతి నేర్పొతెల్సిపోయింది గని, మీదకి ముసిముసి నగుల మురిపాలు జూపుకుంట మళ్ల మా అమ్మ అంటె ? ఏందనుకున్నవ్? నాయిన ! అన్నడు . కొడుకుకొండంత ఆసరగ తనను ఎన్కేస్కవస్తుంటె 'ఆ మీ నాయినకు నేను యాపనిజేసినగని నమ్మికెకుదురదు, నన్నుపురాగ అద్దాల అల్మరీల నెట్టిన మైనంబొమ్మ అనుకుంటడు ' అంటమాట్లాడుకుంటవుంటె బయట అక్బారు సేతుల వట్టి సెవులన్ని యింట్లకెవెట్టి, కూసున్న బుచ్చిబాబు పోవడిగనిపెట్టి విజయ 'బావా ! పరాయోని తీర్గ ఆవలగూసున్నవ్ ? లోపటికి రా ! పలారంజేతువుగని ' అన్నడు.

లోపలికివొచ్చిన బాబుసాబుకు నెత్తిదిమ్మెక్కినంత పనైంది. 'అరె ! దిన దినం యీయిల్లు యిచిత్రాలు వూస్తుండది? యింత వొడ్సు, అంగ్రేజిరివాజు దెల్సినోండ్లకు దప్పరాదు, మరి ఐలి ? అయ్యొ ! నా తెల్వి ! సదవేస్తె వున్నమతివాయె నంట 'కామిర్లరోగపోణికి లోకమంత పచ్చగ గానొచ్చి నట్ల ఐలి తగులంజిక్కిన నాకు అంత ఐలి సేంయి చమత్కారమే అనిపిస్తుండది, ఇదంతా మావిజయు బాబు తీర్సుకొని సింగారిచ్చిండొచ్చు' అంట వోపేణి దిని మురుకునమిలి పోయిండు.

ఇంతింతకు ఆత్రం ఎక్కువ గాంగ ఐలమ్మ వాసన వట్టుకుంట జాతికుక్కోలె మేలుమాలెకాడ్కి పొయ్యేవరకు ఆడ నగులుయినిపిచ్చినయ్, బాబుసాబ్‌గుండెల విద్యుత్తు మెరిసింది. తన సప్పుడు యిని ఐలమ్మ యివుతలకివొస్తదని సరాయిచ్చిండు, లోపటికి వోదం అంటె అది పోగూడని సోటు. ఎవ్వరికి పొయ్యే మగ్దూర్ లేదు; అది 'అద్దాల అర్ర' అంటె కాంతమ్మ పడ్కటిల్లు, అందుకె అరవుంగల నిలవడి ఆడ్కి యీడ్కి ఆసువోస్కుంటజూస్తుండడు గని ఐలజాడ కాన్రా లేదు. పాపం ఐలమ్మ రాలేదు గని కాంతమ్మ యివుతలికొచ్చి 'ఏం నాయిన! ఖాయిద దాటి యీడికొచ్చినవ్? అంట గదిరిచ్చి మాట్లాడింది, నీళ్లనములకుంట 'ఏం లేదు అత్తయ్యా, మామతోటి తుర్తుల పనుండి యీడున్నడేమొ ? అంట వొచ్చిన మామకు సెప్పుండి ' అంట నల్లమొకం ఏస్కోని పోయిండు.

నిదానంగా ఆలోచనజేసిండు బుచ్చిబాబు. ఇంగ ఎన్నాళ్లైనా యిట్ల తన వొక్కని తోటే పనిగాదు; ఎవరిదన్న ఆసర గావాలె అనుకున్నడు. అట్ల అనుకోంగనె వొనమాలి మనుసుల మెదిలింది. ఇంగ ఈ పనికోసం తనమీద వులాలున్న వొనమాలిని దువ్వాలె అనుకున్నడు. ఆ గురిలనే సాగిపోతున్నడు. అట్లసాగిపోతున్న బుచ్చిబాబుకు చింత చెట్టు నీడన పెద్దబండ మీద కొర్రమట్టలేశి నడుం పిరిసుట్టు జుట్టి రాకుతున్న వొనమాల గానొచ్చంది. దాన్ని జూసి బాబుసాబు ఆడ్కివోయి వో అందిన చింత కొమ్మ వట్టుకోని కృష్ణమూర్తోలె నిలవడి '' మాలీ! ఏంజేస్తుండవె ? అన్నడు.

ఆమాటయిని వొనమాలకు కుసి ముంచుకొస్తున్నగని కాన్రాకుండ మీదికి బిర్రు జూపుకుంట 'నేనేంజేస్తె మీకెందుకు ? ఐలమ్మ వుండంగ మేం గానొస్తాం ' అంట ఎత్తిపొడ్సింది.

ఆ మాటను దాటిచ్చి దుల్పుకుంట మీది మెరుగులు అచ్చువడంగ 'వొనం! నీకూ దానికి పోలికేందె ? వుత్త గొల్ల మంకు, అత్త బయానికి దూరంగ వున్నట్ల గండవడ్త గని దినాం వొస్తె పోతవుండేది నీకోస్రమె ! ఆయినగని ? నీవు వొంటిగ యాడున్నవ్ ! అవును ? ఎట్లైట్లనో యీ యాళ్లప్పుడు ఐలిలేకుండ గానొస్తివి' అంటె వోనమాలి వుబ్బి తబ్బిబ్బౌ నడుకుంట -

బుచ్చిబాబు దొర! మీరంటున్నది నిజంగనెన ? సత్తెప్రమాణం ? అన్నది. అయ్యో తిక్కదానా! నీమీదవొట్టు అంట దానిసెంపగిల్లిండు. మల్లమొదలు వెట్టి 'వోనమాలీ !

ఏం లేదు, ఐలి వొంటి గున్నప్పుడు నీవొచ్చినాకు జెప్పు నేను వోయి దాన్ని బిగ్గ కాగలిచ్చు కుంట- అంటుంటెనె వొనమాలకు వూపిరి సల్పక ''ఇందుక ? నన్ను సలా అడిగింది, నా ఏల్తోనినాకన్ను వొడ్వన ? అన్నది. 'అయ్యో ! ఎడ్డీర్కమా ! పురాగయిను నాపిలాన్. అట్ల దాన్ని అనువట్టుకోంగనె నీవు లొల్లి వెట్టకుండ వోయి అత్తమామలకు జెప్పు అప్పుడు వాళ్లొచ్చి దాన్ని ఇది 'బద్మాష్ ముండ అంట ఎలగొడ్తరు, అప్పుడు మనకు రస్తసాఫ్, నీవునేను రంగ రంగ వైబోగంగ వుండొచ్చు, నీకుసీరలు, రయికెలు, నెకెలేసులు, యా దానికి తక్వ జేయకుండ ఏల్తనుకో ! బద్దురం ! అన్నడు.

దినాం ఐలమ్మకు పొద్దుమూకంగనె పూలు దెంపిదండలల్లుడు అలువాటు. విజయ వొచ్చినంక గుడ యీ అలువాటు దప్పలేదు; తనగొల్లసీరయిడ్వలేదు. ఆ ఐలమ్మను ఎవ్వరు ఏంది ? ఎక్కడ ? ఎందు ? కంటపట్టిచ్చుకోరు అడ్గరు, అదికాంతమ్మ ఆజ్ఞ బలం. విజయ వొచ్చిన కాణ్ణుండి ఈణ్ణె యిద్దరు గల్సుకుంటుండరు .

బుచ్చిబాబుకు ఎప్పుడుసెవుల ఏతున ? అంటజూస్తున్న వోనమాలి వోయి ఫలాన చెట్టుకాడవుండది ' అంట సంకేతంజెప్పింది. ఆమాటసెవిన వడంగనె బుచ్చిబా బు అత్తరు రుద్దుకోని ఏందో సీటి బజాయించుకుంట తోట్లకు నడ్సిండు, యీ అలి కిడియిని విజయచెట్టెన్కకి పోయి నిలవడ్డడు, బుచ్చిబాబు వొచ్చుకం వచ్చుకమె 'ఐలమ్మను వాటేస్కోని ఐలీ !సూడు ! నీవెవ్వరికి బయపడకు మా మామ సూపుడు గుర్రం నేను లేకపోతె దినం గడ్వదు . నాసేతుల మనిషి, మా అత్తను ఏందో ? పులిగిలి అనుకోకు వుత్తకాగితం పులి, వూరిమీద వడి నాల్గు దండుగలు సంపాయిచ్చుకొస్తె మా మామకు కుసి. మాయత్తకు తిండి, సోకు దప్ప యింగ యాది వట్టదు, పేరుకు కోటిలింగం గని పెద్దీర్కవుంత నాది, నీకుంయీ వూడిగంవద్దు రాణినిజేస్త అంటుడంగనె

ఆపిల్లకు వుగ్రం అగ్గోలెరాంగ కాళికాదేవోలె వుర్మి సీడపురుగును దుల్పినట్ల రొండు చేతులు జాడిచ్చి దులిపరిచ్చి 'హౌడేర్ యూఫూల్‌గెట్ లాస్ట్ , అంట వొక్క తన్నుదన్నింది, యింతట్లకె చెట్టు సాటుకెళ్లి విజయ వచ్చిండు గని అప్పుడే కమ్ము కుంటున్న మస్క సీకట్లల్ల, అంతకంటె మస్కవారిన బుద్ధితోటి బుచ్చిబాబుకు యాది కండ్లవడక, యినవడక,

''అబ్బో ! ఇదిపిల్లగాదు; గొల్లది అంతకన్నగాదు; ఎవ్వర్నొ సమూలంగ ముంచు

తనంట వొచ్చిన పిశాచి, కొర్విదయ్యెం! కాకుంటె ? గొల్లది యాడ ? మంచినీళ్ళు దాగి నట్ల గల గల అంగిరీజు మాట్లాడ్కుం యాడ? యింట్ల మామకు జెప్పాలె అంట, మంట, మంట అంట వోయి లాజిగ లొల్లి జేస్కుంట, 'అత్తయ్యా ! మామయ్య ! యాడుండరు, మనింట్ల 'విషకన్నె, కామిని బూతం, మచ్చెర్కలాడ్డీజొచ్చింది, అంతే గాదు ఎవడో సెట్ల సాటుకెళ్లి వొచ్చి నిలవడ్డడు సూతురు రాండి అంట విల్సిండు.

ఆమాటయిని కాంతమ్మ, ఎంకటి, అందరు బయిటికి వస్తుండగనె, వూరుపార జూసి వొస్తనం ట వోయిన కోటిలింగం గుడ రాంగ అందరు కల్సి తోట్లకునడ్సిన్రు. ఆడ్కిరాంగనె ఎదురుగ కొడుక్కు ఐలిసేతిని తనచేతులకు దీస్కోని దైర్నంగ నిలవడ్డడు. ఈసిత్రం జూసి వొనమాలి గజ గజవొణుకుతుండది.

కోటిలింగం కొడుక్కును జూసి యిదితమరు జేసిన నాట్కమానాయిన ? అంటుంటె కాంతమ్మ విజయా ! బాబూ ! పోయి పోయి సీకటి తప్పుజేయ యీపిల్లేదొర్కిందార అంట అడ్గుతుంటె విజయ వోచింతాకంతగుడ అటిటు గాకుండ, నాయినా ! అమ్మ ! మీరనుకున్నట్ల ఐలి ఎవరో? గాదు, నాక్లాసుమేటు , పేరు పద్మిని అన్నిట్ల ఫస్టు, M.sc సదువుతుండగ నన్నొడిచ్చింది, ఆకాణ్ణుండి నేను మనుసు యిచ్చిన గని మీ ఆజ్ఞ లేకుండ పెండ్లి జేసుకునుడు యిష్టం లేదు, అడ్గుత అంట అనుకుంటుండంగనె యాక్సిడెంటుల వాళ్ల అమ్మ నాయిన వోయిన్రు; నాకు వో ఆర్నెల్ల కోసం లండన్ పోవల్సివొచ్చింది. వొంటరిగయిడ్సి పెట్టుడు యిష్టం లేక నేనే ఎలమంద తాతను విల్సి అన్ని సంగతులు జెప్పి నీకాడ జేర్చమన్న. ఇది అసలు సంగతి. ఇందాక పద్మిని బరువూ భారం అంత మీరు జాసుకున్నరు. ఇప్పుడా రొండూనావి. ఏమంటరు ? అన్నడు.

ఏమంటం ''అవునంటం '' అన్నది కాంతమ్మ. పద్మిని విజయులిద్దరు తలిదండ్రికి కాళ్లు మొక్కిన్రు. బుచ్చిబాబు ఎడ్డిమొకం ఏసి 'ఆరొండు నావి అంటె' అవా? నాకు తెల్వక ఏందో అనుకున్న అంట కదిలిండు .